తెలుగు సారస్వత సాంస్కృతిక సంఘము

Telugu Literary And Cultural Association

# శాంతము, ప్రశాంతము

*Mohan Vallabajosyula*

(పాడ దలఁచుకుంటే: వఋఁస: "స్వాగతం, సుస్వాగతం", శ్రీ క్రిష్ణ పాండవీయం)

శాంతము, ప్రశాంతము

శాంతము, ప్రశాంతము, కాంచమిక గంభీర వదనము..కాంచము..
యమ నియమాలాంకృత స్వరూపా, భవదేయా...శాంతము...

మాయ లేని మనసున్నది మీకే, నిర్మల నగు మోమున్నది మీకే
చేతలందు నిశ్చలమన్న మీదే...ఆఆఆ..ఆఆఆ..
మాట నిలబెట్టు లక్ష్యమున్నది మీకే,
రాగ, త్యాగ, కరుణా, కాఠిన్య రస సమ్మేళిత హృదయా, వినయ సంపన్నా ||శాంతము, ప్రశాంతము||

మీ సత్య వర్తనమె మా శుభ దాయినియై, మీ విమల భావనలె మా మార్గ జ్యోతులై

ఒప్పి మమ్ము ధన్యుల జేయగ..ఆఆఆ...
విధి గాదు మీ సాంగత్య ఫలమె మరీ, ...శాంతము, ప్రశాంతము...||శాంతము, ప్రశాంతము||

సామాజిక ధృష్ఠి, సజ్జన పూజ్యానురక్తి, మూర్తీభవించిన నిరాడంబర వ్యక్తీ,

కామ, క్రోధ లోభ మోహ మద మాత్స్యర్యంబుల బోనెంచ, బోరాడిన మితాభిలాషీ

నీవె శ్రీ సుబ్బారాయ శాస్త్రి' ...శాంతము, ప్రశాంతము...||శాంతము, ప్రశాంతము||

(గమనిక: సుబ్బారాయ శాస్త్రి గారు నా నాన్నగారు. )

Post your comments on this article